# ఇంట్లో మీ ఇంధన శక్తి వినియోగాన్ని తగ్గించుకోవడానికి చిట్కాలు

agl | SBS Media

**1. ఫ్రిజ్‌లు మరియు ఫ్రీజర్ల కోసం ఇంధన శక్తిని ఆదా చేసే చిట్కాలు**

- ఉష్ణస్థాపకం (థర్మోస్టాట్) లో నిర్ణీత సంఖ్య ఎంత తక్కువగా ఉంటే, మీ రిఫ్రిజిరేటర్ అంత ఎక్కువ ఇంధన శక్తిని ఉపయోగిస్తుంది.  5 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రత ఏదైనా ఆమోదయోగ్యమైనది, ఆదర్శ ఉష్ణోగ్రత ఉష్ణోగ్రత 3 డిగ్రీల సెల్సియస్.
- ఫ్రిజ్ మరియు ఫ్రీజర్ తలుపుల రబ్బరు పట్టీలను (సీలును) శుభ్రం చేయండి మరియు అవి తగినంతగా మూత వేయకపోతే వాటిని మార్చండి.
- ఫ్రిజ్‌లు మరియు ఫ్రీజర్‌లలో ఎక్కువ సరుకులు నింపడం మానుకోండి, గాలి ప్రసరణ కోసం 20 శాతం ఖాళీ స్థలాన్ని వదిలివేయండి.

**2. వంట కోసం ఇంధన శక్తిని ఆదా చేసే చిట్కాలు**

- పొయ్యి మీద వంట చేస్తున్నప్పుడు, మీరు మంటకు సమతుల్యమైన పెనములను వాడేలా చూసుకోండి. మీ పొయ్యి మంట కన్నా చిన్న కుండను ఉపయోగించడం వల్ల ఇంధన శక్తి వృధా అవుతుంది.
- వంటకానికి ఇబ్బంది లేకపోతే, వంట చేసేటప్పుడు మీ కుండలు మరియు పెనములపై మూత ఉంచండి. ఇది వంట ప్రక్రియను వేగవంతం చేయడమే కాకుండా, తక్కువ వేడిని ఉపయోగించడం ద్వారా ఎక్కువ శక్తిని ఆదా చేస్తుంది.
- పెద్ద మొత్తంలో చేసే వంట సమయాన్ని ఆదా చేస్తుంది మరియు తక్కువ శక్తిని వినియోగిస్తుంది.
- మీకు వీలైతే, మీ ఇంటి లోపల చల్లగా ఉంచడానికి వేడిగా ఉన్న రోజులలో ఆరుబయట వంట చేయండి.
- ఓవెన్‌లో ఆహారాన్ని వండేటప్పుడు, ఓవెన్ తలుపును మూసి ఉంచండి: ఓవెన్ తలుపు తెరవడం వల్ల వేడి బయటకు వెళ్ళిపోయే అవకాశం ఉంటుంది, కోల్పోయిన వేడిని భర్తీ చేయడానికి మరింత ఇంధన శక్తి అవసరం అవుతుంది.
- పంకా నిర్ణీత ప్రకరణము (ఫాన్-ఫోర్స్డ్ సెట్టింగు), ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచడం ద్వారా ఆహారాన్ని త్వరగా వండడానికి మరియు తక్కువ శక్తిని ఉపయోగించడానికి సహాయపడుతుంది.

**3. గృహోపకరణాల కోసం ఇంధన శక్తిని ఆదా చేసే చిట్కాలు**

- ఇంధన శక్తి బిల్లులో గృహోపకరణాల వంతు 30 శాతం వరకు ఉంటుంది. అవకాశం ఉంటే చిన్న గృహోపకరణాలు ఉపయోగించండి.
- సాంప్రదాయ పొయ్యిల తో పోలిస్తే, మైక్రోవేవ్ ఓవెన్లు లేదా ఎయిర్ ఫ్రైయర్ల వంటి (ఇంధన) శక్తి-సమర్థవంతమైన వంట పద్ధతులు తక్కువ శక్తిని వినియోగిస్తాయి.
- ఉపయోగంలో లేనప్పుడు, టీవీలతో సహా అన్ని ఉపకరణాలకు గోడ వద్ద ఉన్న స్విచ్ ను ఆపివేయండి. స్టాండ్ బై లో వున్నవి ఇంధన శక్తిని ఇంకా ఉపయోగిస్తూ వుంటాయి.
- మీరు ఉపకరణాల స్థాయిని పెంచాలని అనుకున్నట్లయితే, మీరు కొనుగోలు చేసే ముందు ఎనర్జీ స్టార్ రేటింగ్ లేబుల్‌ని చూడటం ద్వారా శక్తి-సమర్థవంతమైన ఉపకరణాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. ఎన్ని ఎక్కువ stars ఉంటే అంత తక్కువ ఇంధనశక్తిని ఉపయోగిస్తుంది - ఇది దీర్ఘకాలంలో ఖర్చులను తగ్గిస్తుంది.

**4. వెలుతురు కోసం ఇంధన శక్తిని ఆదా చేసే చిట్కాలు**

- LED కాంతి గోళాలు కొన్ని ఇతర కాంతి గోళాల కంటే 75 శాతం తక్కువ ఇంధనశక్తిని ఉపయోగిస్తాయి.
- సీలింగ్ బల్బులను మార్చలేకపోతే LED దీపాలు మంచి ప్రత్యామ్నాయం.
- సెన్సార్ లైట్లు లేదా సమయపాలన యంత్రము వున్న లైట్‌లను ఉపయోగించడం ఇంధనశక్తి వినియోగాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

**5. నీటి వినియోగానికి ఇంధన శక్తిని ఆదా చేసే చిట్కాలు**

- సగటు కుటుంబంలో, నీరు కాచడానికి ఇంటి ఇంధన శక్తి బిల్లులో దాదాపు 25 శాతం ఉంటుంది. సాధ్యమైన చోట, మీ వేడి నీటి వినియోగాన్ని తగ్గించండి.
- ఎక్కువ సమయం స్నానం చేయడం వలన ఎక్కువ నీరు మరియు ఇంధన శక్తిని వినియోగించవలసి వుంటుంది. స్నానం చేసేటపుడు మీరు పాడతారా? ఒక పాటకే పరిమితి చేసి నీరు కాచే ఖర్చులను ఆదా చేయండి (4 నిమిషాల స్నానం కోసం లక్ష్యాన్ని పెట్టుకోండి).
- విద్యుత్తు పొయ్యిపై నీటిని వేడిచేయడంతో పోల్చితే కెటిల్‌లో ఒక కప్పు నీటిని మరిగించడం 10% వరకు ఎక్కువ ఇంధన శక్తి సమర్థత కలిగి ఉంటుంది. రెండు కెటిల్స్ మధ్య ఇది మారవచ్చు.
- మీకు ఈత కొలను ఉంటే, మీ ఇంధన శక్తి బిల్లులో 20 నుండి 30 శాతం వరకు మీ కొలను జలయంత్రముదే ఆయిఉంటుంది. ఇది మీ ఇంటిలో అత్యధికంగా విద్యుత్తును వినియోగించేవాటిలో ఒకటి అవుతుంది మరియు సౌర ఫలకాలను వ్యవస్థాపించడానికి మీకు బలమయిన కారణం అవుతుంది.

**6. అంట్లు తోమే యంత్రాని (డిష్ వాషర్) కి ఇంధన శక్తిని ఆదా చేసే చిట్కాలు**

- మీ ఇంటిలో అంట్లు కడిగే యంత్రం ఉంటే, వాడడానికి ముందు పూర్తిగా నిండే అంత వరకు వేచి ఉండండి, ఇది అంట్లు కడిగే యంత్రాన్ని వాడుతున్నపుడు ఇంధన శక్తిని అత్యంత ప్రభావవంతంగా వాడే విధానము.
- మీ అంట్లు కడిగే యంత్రంలో నీటిని వేడి చేయడం అనేది ఎక్కువ ఇంధన శక్తిని వాడే అంశాలలో ఒకటి. మీకు మీ యంత్రంలో ఉష్ణోగ్రత కొలమానం కలిగి ఉంటే, దాదాపు 50°C వద్ద కడిగే పని చేసేలా ప్రకరణాన్ని ఉపయోగించండి. ఇది సాధారణంగా తక్కువ నుండి మధ్యస్థ వేడి ప్రకరణం దగ్గరలో ఉంటుంది.
- అందుబాటులో వున్నట్లయితే, ఇంధన శక్తి మరియు నీటిని ఆదా చేయడానికి అంట్లు కడిగే యంత్రాన్ని మిత వ్యయావృతి (ఎకానమీ సైకిల్) లో ఉపయోగించండి.

**7. బట్టలు ఉతకడానికి మరియు ఆరబెట్టడానికి ఇంధన శక్తిని ఆదా చేసే చిట్కాలు**

- చల్లని నీటి ఆవృతి (సైకిల్) వెచ్చని లేదా వేడి నీటి కంటే 80 నుండి 90 శాతం తక్కువ ఖర్చు అవుతుంది.
- మీ యంత్రంలో మిత వ్యయావృతి (ఎకానమీ సైకిల్) ఎంపిక ఉంటే, ఇంధన శక్తి మరియు నీటిని ఆదా చేయడానికి దాన్ని ఉపయోగించండి.
- బట్టలు ఆరబెట్టడం చాలా ఇంధన శక్తిని ఉపయోగిస్తుంది, అయితే మీకు తక్కువ ఉపయోగించగల అనేక సులభమైన మార్గాలు ఉన్నాయి. ఇంధన శక్తిని ఆదా చేయడానికి బయట ఎండలో బట్టలు ఆరబెట్టటం లేదా లోపల ఒక బట్టల కొయ్య కుదురుపై బట్టలను గాలికి ఆరబెట్టటం చెయ్యండి.
- బట్టలు ఎండబెట్టే యంత్రములో ఎక్కువ బట్టలు వేయడం మరియు బట్టలను ఎక్కువ ఆరబెట్టడం మానుకోండి, రెండూ ఇంధన శక్తిని వృధా చేస్తాయి.
- బట్టలు ఆరబెట్టు యంత్రముపై ఉన్న లింట్ ఫిల్టర్‌ని శుభ్రం చేయండి, అది సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

**ఇతర వనరుల కోసం త్రిప్పి చూడండి**

**8. ఇంటిని వేడి చెయ్యడానికి మరియు చల్లబరచడానికి ఇంధన శక్తిని ఆదా చేసే చిట్కాలు**

- గాలిచొరనిచ్చే తలుపులు మరియు కిటికీలు గృహాల నుండి పెద్ద మొత్తంలో గాలిని కోల్పోతాయి, కిటికీలు మరియు తలుపుల అంతరాలను మూసివేయడం ద్వారా వేడి మరియు శీతలీకరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి
- కప్పబడని కిటికీలు శీతాకాలంలో 40 శాతం వరకు ఉష్ణోగ్రత నష్టాన్ని కలిగిస్తాయి. వీలైతే, వెచ్చగా ఉండటానికి కిటికీకి దిగువవరకూ ఉండే భారీ, రెండు వరసలున్న (లైన్డ్) పరదాలను ఉపయోగించండి.
- శీతాకాలంలో పగటిపూట, సూర్యుడు లోపలికి వచ్చేలా పరదాలను తెరిచి, చీకటి పడకముందే పరదాలను మూసివేయండి, ప్రత్యేకించి మీ తాపక సాధనం (హీటర్) ఉపయోగిస్తున్నప్పుడు.
  వేసవిలో, పగటిపూట అత్యంత వేడిగా ఉండే సమయంలో పరదాలను మూసివేయండి మరియు రాత్రి వేళల్లో వెచ్చటి గాలి బయటకు మరియు చల్లటి గాలులు లోపలికి వచ్చేలా పరదాలు మరియు కిటికీలను తెరవండి.
- మీ ఇంటికి వాతానుకూల్యకరణ యంత్రము (ఎయిర్ కండీషనర్) ఉంటే, ఉష్ణోగ్రతను 1 డిగ్రీ తగ్గించడం వల్ల ఇంధన శక్తి వినియోగంపై 10 శాతం వరకు ఆదా అవుతుంది
- శీతలీకరణ కోసం, వాతానుకూల్యకరణ యంత్రము (ఎయిర్ కండీషనర్) ఉష్ణోగ్రతను 24°C మరియు 26°C మధ్య ఉంచండి.
  వేడి చేయడానికి, వాతానుకూల్యకరణ యంత్రము (ఎయిర్ కండీషనర్) ఉష్ణోగ్రతను 18°C మరియు 20°C మధ్య ఉంచండి.
- వాతానుకూల్యకరణ యంత్రము (ఎయిర్ కండిషనింగ్) తో పోలిస్తే, లోకప్పు (సీలింగ్) లేదా గోడకు అమర్చబడిన పంకాలు మరియు మోసుకు పోదగిన పంకాల వాడుక చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నది, కొన్ని సందర్భాల్లో అవి నడపడానికి గంటకు రెండు సెంట్ల కంటే తక్కువ ఖర్చు అవుతుంది.
- లోకప్పు (సీలింగ్) పంకాలు ఏడాది పొడవునా సౌకర్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. వేసవిలో, లోకప్పు (సీలింగ్) పంకాను అపసవ్య (ఏంటీ క్లాక్ వైజ్) దిశలో నడపండి. శీతాకాలంలో, లోకప్పు (సీలింగ్) పంకాను సవ్య (క్లాక్ వైజ్) దిశలో నడపండి మరియు తక్కువ వేగంతో నడిపి, లో కప్పు (సీలింగ్) లోనున్న వెచ్చని గాలిని ఆస్థలం యొక్క జీవన స్థాయికి (లివింగ్ లెవెల్ కి) తరలించండి. మరియు మీరు గది నుండి బయటకు వెళ్ళేటప్పుడు లోకప్పు (సీలింగ్) పంకాలను ఆపివేయండి.
- వాతానుకూల్యకరణ యంత్రము (ఎయిర్ కండీషనర్) ను పొడి సరణి లో నడపటం విద్యుత్ బిల్లులను ఆదా చేయడంలో సహాయపడుతుంది, ఎందుకంటే ఆ యంత్రము గాలిని చల్లబరచడానికి అంత కష్టపడాల్సిన అవసరం లేదు. సంపీడకం (కంప్రెసర్) మరియు పంకాపై పనిభారాన్ని తగ్గించడం ద్వారా, పొడి సరణి, వాతానుకూల్యకరణ యంత్రము (ఎయిర్ కండీషనర్) యొక్క కాలపరిమితి పొడిగించడానికి మరియు నిర్వహణ ఖర్చులను తగ్గించడానికి సహాయపడుతుంది.
- మీ వాతానుకూల్యకరణ యంత్రము (ఎయిర్ కండీషనర్) లో మురికిగావున్న, పూడుకుపోయిన ఫిల్టర్‌ని శుభ్రమైన దానితో మార్చటం వలన ఇంధన శక్తి వినియోగాన్ని 5 నుండి 15 శాతం వరకు తగ్గించవచ్చు. మీ వాతానుకూల్యకరణ యంత్రము (ఎయిర్ కండీషనర్) వీలైనంత సమర్థవంతంగా పని చేయడానికి దాని ఫిల్టర్‌ను సంవత్సరానికి రెండుసార్లు శుభ్రం చేయండి.

**9. ఇంధన శక్తిని ఆదా చేయడానికి సాధారణ చిట్కాలు**

- మీ ఇంధన శక్తి బిల్లులో మీరు వాడే ఇంధన శక్తి ఎలా వెల కట్టబడిందో అర్థం చేసుకోండి.
  ఇంధన శక్తి విక్రేతలు తమ బిల్లులను వివిధరకాలుగా పొందుపరుస్తారు మరియు కొద్దిగా భిన్నమైన సమాచారాన్ని అందించవచ్చు. మీ బిల్లుని అర్థం చేసుకోవడానికి సహాయం కావాలంటే మీ ఇంధన శక్తి విక్రేతను సంప్రదించండి లేదా **energy.gov.au** వెబ్సైటుకి వెళ్ళండి.
- చాలా మంది ఇంధన శక్తి సరఫరాదారులు తమ యాప్ ద్వారా మీ ఇంధన శక్తి వినియోగాన్ని పర్యవేక్షించడానికి మరియు శక్తి అంతర్దృష్టులకు మిమ్మల్ని అనుమతిస్తారు. మరింత తెలుసుకోవడానికి మీ ఇంధన శక్తి విక్రేతలను సంప్రదించండి.
- చాల ఎక్కువగా శక్తిని పొదుపు చేయడానికి, మీరు అత్యధిక శక్తిని వినియోగించే ఉపకరణాలను ఎలా ఉత్తమంగా ఉపయోగించాలనే దానిపై దృష్టిని పెట్టాలి ఉదా. రిఫ్రిజిరేటర్, బట్టలు ఉతికే యంత్రము, బట్టలు ఆరబెట్టేది, అంట్లు కడిగేది, వాతానుకూల్యకరణ యంత్రము (ఎయిర్ కండీషనర్).

---

**SOURCES:**

**1. Fridges and freezers:**
energyrating.gov.au | qld.gov.au | yourhome.gov.au

**2. Cooking:**
whatswatt.com.au | energy.gov.au | sustainability.vic.gov.au

**3. Household appliances:**
energy.gov.au | sustainability.vic.gov.au | energy.gov.au | energyrating.gov.au

**4. Lighting:**
energy.gov.au

**5. Water use:**
energy.gov.au | energyrating.gov.au | insideenergy.org | sustainability.vic.gov.au

**6. Dishwashers:**
energyrating.gov.au | sustainability.vic.gov.au

**7. Washing and drying clothes:**
yourhome.gov.au | energy.gov.au | energyrating.gov.au

**8. Heating and cooling a home:**
sustainability.vic.gov.au | csiro.au | energy.gov.au | canstarblue.com.au | energy.gov | actronair.com.au

**9. General energy-saving tips:**
energy.gov.au | qld.gov.au